పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి అన్నారు. విలసవిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఆమె మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పచ్చదనం లోపించి వాతావరణంలోమార్పులు సంభవిస్తున్నాయన్నారు. మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలు అంతా గుర్తించి విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, పంచాయతీ కార్యదర్శి డి.శివ ప్రసాద్, విలర్ల కోటిపల్లి వెంకటరమణ, పుత్సలస్సు, ఎన్. నాగేశ్వరరావు, వి.ప్రసన్న,ఎస్.లక్ష్మి పాల్గొన్నారు.

విలసవిల్లిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ ఊర్మిళదేవి

ధాన్యం బకాయిలపై వాడి వేడి చర్చ

జడ్‌పి సమావేశంలో వైసిపి సభ్యుల వాకౌట్

ప్రజాశక్తి-కాకినాడ

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి సొమ్ములు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రజా ప్రతినిధులు సమావేశం నుంచి కొద్దిసేపు వాకౌట్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీరు, డ్రెయినేజీ వ్యవస్థల ఆధునీకరణకు, డ్రెయినేజ్ బోర్డు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జెడిపి సమావేశ మందిరంలో జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, నాలుగు జిల్లాల నుండి జడ్పిటిసి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో తొలుత రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. అనంతరం తొలి అజెండాగా వ్యవసాయ శాఖ సమీక్ష చేపట్టగా రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండున్నర నెలలుగా సొమ్ములు పెండింగ్ ఉన్నాయని, రైతులు ఖరీఫ్ సాగుకు పెట్టుబడి లేక అల్లాడుతున్నారని ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధాన్యం సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును నిరసిస్తూ వైసిపి ప్రజాప్రతినిధులు అందరూ కొద్ది సేపు సభ నుండి వాక్ అవుట్ చేశారు. వారు తిరిగి వచ్చిన అనంతరం మూడు జిల్లాల సివిల్ సప్లయిస్ అధికారులు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి కాకినాడ జిల్లాలో రూ.80 కోట్లు, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రూ.189 కోట్లు, తూర్పు గోదావరి జిల్లాలో రూ.130 కోట్ల చెల్లింపుల పెండింగ్ వివరాలను సత్వర చెల్లింపులకు చేపట్టిన చర్యలను సభ్యులకు వివరించారు.

పిడిఎస్ బియ్యాన్ని చేరువలో ప్రయివేట్ గొడౌన్లలో నిల్వచేయడం వల్ల ప్రజాధనం వధా అవుతోందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సభ దృష్టికి తెచ్చారు. గోదావరి మూడు డెల్టాల పరిధిలో 10.13 లక్షల ఎకరాలకు జూన్-1 నుండి నీరు విడుదల చేశామనిఇరిగేషన్ అధికారులు తెలిపారు. మెట్టలోని ఏలేరు, భూపతిపాలెం, ముసురుమిల్లి ప్రాజెక్టులు, పుష్కర, పురుషోత్తపట్నం లిఫ్ట్ కింద ఆయకట్టుకు ఎందుకు నీరు విడుదల చేయలేదని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అధికారులను నిలదీశారు. వీటిపై కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి వివరణ ఇస్తూ జూన్-1 నాటికి పురుషోత్తపట్నం వద్ద కనీస నీటి మట్టం స్థాయి 14 అడుగులకు మించి ఉన్నందున ఎత్తిపోతల ద్వారా మెట్ట ప్రాంతానికి నీటి విడుదల సాధ్య పడలేదని, ప్రస్తుతం 14.5 స్థాయికి జలాలు ఉన్నందున పుష్కర ద్వారా రేపటి నుండి నీటి సరఫరా చేస్తామనిమిగిలిన మెట్ట ప్రోజెక్టుల నుండి జూలై 15 నుండి నీరు విడుదల చేస్తారన్నారు. కూనవరం డ్రైన్‌లో చల్లపల్లి-చింతలపూడి లాకుల వరకూ ఉప్పునీరు వెనుకకు తన్నుకు రావడం వల్ల వందలాది ఎకరాల్లో సేద్యం దెబ్బతింటోందని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారానికి ప్రతిపాదనలు సమర్పించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆ జిల్లా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఒకే ఆధార్ నంబరుతో మూడు కరెంటు మీటర్లు ఉండటం వల్ల కొంత మందికి తల్లికి వందనం మంజూరు కావటం లేదని, పంచాయతీలకు 2023 నుండి స్వాంప్ డ్యూటీ జమకాక జనరల్ ఫండ్ ఉండటం లేదని, గ్రామాల్లో పారిశుధ్య పరిరక్షణతో సీజనల్ వ్యాధులను నివారించాలని, మండలాల్లో చేసిన వివిధ పనులకు చెల్లింపులు జరపాలని జెడ్‌పిటిసి సభ్యులు కోరారు. రౌతులపూడి మండలంలోని గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 2 వారాలు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంత జడ్‌పిటిసిలు తెలియజేసిన సమస్యలపై అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి అనంత ఉదయభాస్కర్ కోరారు. పరిశ్రమల కాలుష్యాలతో తుల్యభాగ నీరు విషతుల్యమౌతోందని అనపర్తి ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంఎల్‌సి సోము వీర్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో సాగునీటి కాలువలు, డ్రైన్ల ఆధునీకరణ, డ్రైనేజీ బోర్డు అవసరమని పలువురు ప్రస్తావించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరదామని జెడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జెడ్‌పి ఇఇఒ వివివిఎస్ లక్ష్మణరావు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్ వేణుగోపాలరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

హామీలు అమలు చేయాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి
- 9న సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం

ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. సిఎం చంద్రబాబును, సంబంధిత మంత్రిని అనేకసార్లు కలిసి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారించాలని కోరామని గుర్తు చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అమలాపురం యుటిఎఫ్ ఎంప్లాయిస్ హోమ్ ఆఫీస్ వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.ఎస్తేర్ రాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కె.ధనలక్ష్మి పాల్గొని జిల్లాలో ఆశా వర్కర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రాష్ట్ర కమిషనర్ తో మీటింగ్ జరిగిందని అందులో కొన్ని పనులకు సంబంధించి సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు. ఆ సర్క్యులర్లో ఆశా వర్కర్లు ఏ పని చేయాలో చాలా స్పష్టంగా ఉందని అన్నారు. ఆశా వర్కర్ ఎవరు అదనపు పనులు చేయరాదని అదనపు పనులు చేయడం వల్ల ఆశా వర్కర్ల అందరూ అనారోగ్యాన్ని గురవుతున్నారని అన్నారు. 62 సంవత్సరాలు వయోపరిమితి జిఒ, రిటర్మెంట్ బెనిఫిట్స్ మరి కొన్ని జిఒలు రావాల్సి ఉందని అన్నారు. జిఒలు వచ్చేవరకు యూనియన్ పోరాటాలు చేస్తుందని రాష్ట్ర ఇచ్చిన పిలుపులు జిల్లాలో తుచ తప్పకుండా పాటించాలని, ఐక్యంగా ఉండి ఉద్యమాల ద్వారా హక్కులు సాధించు కోవాలని తెలియజేశారు. జూలై 9న కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు అందరూ సమ్మె పాల్గొని సమ్మె జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పాల్గొని ఆశ వర్కర్ల పై పని ఒత్తిడి తగ్గించి, నాణ్యమైన సెల్ ఫోన్స్ ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో అన్ని మండల కేంద్రాల్లో నిరసన, ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మలక సుభాషిని కార్మికులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుర్రాల జీవీ ,మంగాదేవి ,వెంకటలక్ష్మి, బొంతు సుజాత, ఉల్లింగి శ్రీలక్ష్మి ,ఈశ్వరి, కనకదుర్గ ,భూలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.ధనలక్ష్మి

సమ్మె విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ జులై 9న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ద్రాక్షారామంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, మండల కన్వీనర్ మేడిశెట్టి దుర్గమ్మ, డ్వాక్రా యానిమేటర్స్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ మనదేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక,ఉద్యోగ,రైతు వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చింది. వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే చట్టాలు వర్తించే కార్మికులు, చట్టాలు వర్తించని కార్మికులు అందరూ బానిసత్వంలోకి నెట్టబడతారని అన్నారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్స్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

మాట్లాడుతున్న ఎంపీ హరీష్

కోనసీమ రైల్వే లైన్‌కు మార్గం సుగమం

ప్రజాశక్తి - అమలాపురం

కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైను మార్గం పూర్తిచేయడానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటి తొలగతుండటంతో కోనసీమ రైల్వే లైన్ మార్గం సుగమం కానుంది. భూసేకరణ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన కేసులలో హైకోర్టు బుధవారం ఉత్తర్వులను వెలువరించింది. భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన కేసులపై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం తరపున సమర్పించిన వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భూసేకరణ ప్రక్రియపై ఉన్న స్టే ఉత్తర్వులను ఎత్తివేసింది. కోనసీమ రైల్వే ప్రాజెక్టు భూసేకరణ పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. ఈ తీర్పుతో రైల్వే పనుల ప్రక్రియ తిరిగి త్వరిగతిన చేపట్టేలా కషి చేస్తామన్నారు. రైతులు నష్ట పోకుండా వారికి న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. హైకోర్టు తీర్పుతో కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కోనసీమ ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయడానికి పూర్తి స్థాయిలో కషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

కార్టూ'నిజం'



విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

ప్రజాశక్తి - రావులపాలెం

నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా నిరంతరాయం ఉండేందుకు కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఎంఎల్ఎ ఒడారు సత్యానందరావు అన్నారు. బుధవారం డిఇ కె.రాంబాబు, ఎడిఇ చిట్టిరాజు ఆధ్వర్యంలో రూ.4.32 కోట్లతో ఈతకోట, రావులపాలెం సబ్ స్టేషన్ ల పరిధిలో వివిధ ట్రాన్స్‌ఫార్మర్లు, కెవి.బ్రేకర్లు, ఎల్‌టి లైన్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఈతకోట సబ్ స్టేషన్ పరిధిలో గల ఈతకోట, దేవరపల్లి, వెదిరేశ్వరం, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం గ్రామాలకు లో వోల్టేజ్ సమస్య తీర్చుటానికి గాను రూ.1.12 కోట్లతో ప్రస్తుతం వున్న 5 మెగా వాట్ల సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యంను 8 మెగావాట్ల ఆంపియర్స్ సామర్థ్యానికి పెంచారని అన్నారు. .రావులపాడు గ్రామానికి ఇరవై నాలుగు గంటలు నాణ్యమయిన త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు ఆర్‌డిఎస్‌ఎస్ స్కీమ్‌లో రూ.1.50 కోట్లతో రావులపాలెం సబ్ స్టేషన్ లో కొత్త 11 కెవి బ్రేకర్ ఏర్పాటు చేసి 17 కిమీ. మేర కొత్త 11 కెవి, ఎల్టీ లైన్లు నిర్మాణం చేసి లో వోల్టేజ్ సమస్య తీర్చుటానికి పదకొండు త్రీ ఫేజ్ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ లు ఏర్పాటు చేశారని అన్నారు. .దీనితో రావులపాడు గ్రామంలో పరిశ్రమలు, వాణిజ్య అవసరాలకు విద్యుత్ కొరత ఉండదని అన్నారు. కార్యక్రమంలో వై.కోటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎఇ సిహెచ్.నాగేశ్వరరావు, టి.నరేష్, సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బలక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు బొరుసు సీతారత్నం, కూటమి నాయకులు యర్రంశెట్టి బుజ్జి, కేతా శ్రీను, గంగ్రోతు వీరగోవిందు, మాసాబత్తుల ఆనందరావు, యర్రంశెట్టి రాము, మిరియాలు రాము,నూకపెయ్యి రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలో గ్రామాలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటు న్నట్లు ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆత్రేయపురం సబ్‌స్టేషన్ వద్ద రూ.1.70 కోట్లతో చేపట్టిన ఆర్‌డిఎస్ఎస్ స్కీమ్‌ను ఆయన ప్రారంభించారు. మండలంలోని లొల్ల, వాడపల్లి, మెర్లపాలెం గ్రామాలలో 24 గంటల నాణ్యమైన 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు ఆర్‌డిఎస్ఎస్ స్కీమ్ ప్రారంభించామని ఆయన అన్నారు. ఆత్రేయపురం సబ్ స్టేషన్ నందు కొత్త 11 కెవి బ్రేకర్ ఏర్పాటు చేసి 19 కి.మీ. మేర కొత్త 11 కెవి, ఎల్ టి లైన్లు నిర్మాణం చేసి లో వోల్టేజ్ సమస్య తీర్చుటానికి 3 ఫేజ్ పదమూడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారన్నారు.

ఈతకోటలో ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

డెంగీపై అవగాహనా ర్యాలీలు

ముమ్మిడివరంలో వైద్యసిబ్బంది అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

డెంగీత వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలో పలుచోట్ల వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డెంగీ అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ తదితర జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యసిబ్బంది ప్రజలకు వివరించారు.

ముమ్మిడివరం: డెంగ్యూ వ్యాధి పై అవగాహనతో నివారించవచ్చునని ముమ్మిడివరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ సంపూర్ణ పేర్కొన్నారు .నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ఏరియాలోని గొల్లల వీధి ఉప ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ ఆదేశాల మేరకు వర్షాకాలంలో దోమల వ్యాప్తితో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో నిరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమలు వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారున. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు ఎం మీరా సాహెబ్, పివి.రవీంద్ర, ఐ.రామకృష్ణ, ఎఎన్ఎం జి.రాధ లతో ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: ఈదరాడ లో లూటుకుర్రు పి హెచ్ సి ఆధ్వర్యంలో డెంగీపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వ్యాధి లక్షణాలు హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరంతో మొదలవుతుందని, కండ్లు కదిలించలేని పరిస్థితి, ఎముకల్లోనూ కండరాలలోను భరించలేని నొప్పి, శరీరంపై పొక్కులు వస్తాయని, వాంతులు, వికారం రక్తంతో కూడిన మలవిసర్జన వివిధ శరీర భాగాల్లో రక్తస్రావం ఈ వ్యాధి ప్రమాదకర లక్షణాలన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం లో ఈదరాడ ఎం పిహెచ్ఎ (ఎం) కొమ్మూరి ఉమా మహేశ్వరరావు, ఎ ఎన్ఎమ్ పి. శాంత కుమారి, ఆశాలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: అంగర గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద అంగర పి హెచ్ సి ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జున్ మాట్లాడుతూ డెంగీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు,పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్రా వీరన్నబాబు, ఎంపిటిసి సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, గ్రామ కార్యదర్శి ఆర్ మోహన్, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, ఎంపిహెచ్ ఎస్.నానిబాబు, ఎంపిహెచ్ఎ వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అంగరలో అవగాహనా సదస్సు

గౌరవ వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి

కె.గంగవరం మండల సమావేశంలో ఎంపిటిసి సభ్యులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత రెండేళ్లుగా ఎంపిటిసి సభ్యులకు ప్రభుత్వం చెల్లించవలసిన గౌరవ వేతనం చెల్లించడం లేదని, వెంటనే గౌరవ వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కె.గంగవరం మండలంలోని పలువురు ఎంపిటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిటిసిలకు గౌరవ వేతనం నెలకు రూ.3000 చెల్లించే వారని, గత రెండేళ్లుగా గౌరవ వేతనం నిలిచిపోయిందని ఎంపిడిఒ ఎన్. శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. కె.గంగవరం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఎంపిపి పంపన నాగమణి అధ్యక్షుతన జరిగిన సమావేశంలో పలు అంశాలు చర్చించారు. దీనికి ఎంపిడిఒ సమాధానం ఇస్తూ బిల్లులు ఇక్కడి నుంచి పంపించామన్నారు. ఫైనాన్సు శాఖ నుంచి నిధులు విడుదల కావలసి ఉందన్నారు. దంగేరిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని లైన్మెన్ సమస్య పరిష్కరించాలని ఎంపిటిసి కొప్పిశెట్టి లక్ష్మణ్ సభలో విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయం పంటల పైన, విద్యాశాఖ పైన, రెవెన్యూ శాఖ అధికారులు సమీక్షలు నిర్వహించారు. వైద్యాధికారులు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దూడల నాగేశ్వరావు, ఎంపిడిఒ యన్.శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు, .సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపిడిఒను నిలదీస్తున్న ఎంపిటిసి సభ్యులు

సాయి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం

విద్యుత్ శాఖలో లైన్‌మ్యాన్‌గా బొంతు సాయి జిల్లా పరిధిలో 35 సంవత్సరాలుగా విశేష సేవలు అందించారని ఆ శాఖకు చెందిన అధికారులు కొనియాడారు. పేరూరు లైన్‌మ్యాన్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన బొంతు శ్రీసత్యసాయి, రామకృష్ణ వేణి దంపతులకు బుధవారం అమలాపురం స్థానిక వాసర్ల గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో సత్కరించారు. ఆశాఖ అధికారులు, 1104 యూనియన్ నాయకులు హాజరై సాయి సేవలను కొనియాడారు. సాయి ఉద్యోగ నిర్వహణ కాలంలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేశారని అన్నారు. వీడ్కోలు సభకు డివిజనల్ ఇంజినీర్ కె.రాంబాబు, అడిషనల్ ఇంజినీర్ అన్నవరం, అసిస్టెంట్ ఇంజినీర్ సిహెచ్.రాజేంద్ర, 1104 యూనియమ్ నాయకులు జోనల్ అధ్యక్షులు వివిఎస్.నాగేశ్వరరావు, రీజినల్ అధ్యక్షులు ఎంవి.రమణ, సెక్రటరీ సాక రామారావు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి, రామకృష్ణవేణి దంపతులను సత్కరిస్తున్న ఉద్యోగులు

ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

బదిలీ అయిన ఉపాధ్యాయులను పాఠశాలలో బుధవారం ఘనంగా సత్కరించారు. పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భాస్కర లక్ష్మి ఆధ్వర్యంలో విద్యాకమిటీ ఛైర్మన్ ఆర్.రాధాకృష్ణ, ఉపాధ్యాయుల సమక్షంలో ఇటీవల బదిలీ అయిన హెచ్ఎం కె.వెంకటాచార్య, ఉపాధ్యాయులు సి. హెచ్.వెంకటేశ్వరరావు, కెపిఆర్.నాయుడు, ఎం.శ్రీనివాసరావులకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, పలువురు బదిలీ అయిన వారిని సత్కరించారు. వీరు చేసిన సేవలు పలువురు కొనియాడారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ పేరాబత్తుల వెంకట రమణ, పలివెల కృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన పలు సంక్షేమ పథకాలు అమలు గూర్చి ప్రజలకు వివరించాలని కార్యకర్తలు, బూత్ కన్వీనర్లకు ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ ఎంఎల్ఎ ఆనందరావు క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమని విజయ వంతం చేయటానికి ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జి, గ్రామకమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఆనందరావు

ధాన్యం సొమ్ములు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రబీ ధాన్యం సొమ్ములు రైతులకు చెల్లించాలని రైతులు తహశీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రబీ సీజన్ లో ధాన్యం సిఎమ్ఆర్ ద్వారా కొనుగోలు చేసిన సొమ్ములు ఇంతవరకూ రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నార. దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది పెట్టుబడికి అప్పులు దొరక్క అవస్థలు పడుతున్నారన్నారు. రైతులకువెంటనే రబీసొమ్ములు జమఅయ్యేలా చూడాలని మండలంలోని పలువురు రైతులు కె.గంగవరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని దీనిపై వెంటనే చర్యలు తీసుకుని వెంటనే ధాన్యం సొమ్ములు జమ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల సత్యన్నారాయణ, కొప్పిశెట్టి చంద్రరావు, ఎనారాయణమూర్తి నున్న సత్యన్నా రాయణ, సలాదిశేఖర్ , ఎవి.రమణమూర్తి, కాద వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మోహిత్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి గ్రామంలో బుధవారం శ్రీ సత్య సాయి సేవ సంస్థలు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం డాక్టర్స్ డే సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహిత్ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డాక్టర్ మోహిత్ చేస్తున్నటువంటి సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ మన్యం వర్ధన్ రావు, మాతంశెట్టి రామలింగేశ్వర రావు, మాతంశెట్టి శ్రీనివాస్, గోపాలకష్ణ, గోగుల నాగేశ్వరావు, ర్యాలి కేశవ స్వామి ఆలయ ఆస్థాన వేద పండితులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

జగన్నాయకులపాలెంలో 'పొలంబడి'

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని జగన్నాయకులపాలెం గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి టివిఆర్. మణిదీప్ రైతులతో మాట్లాడుతూ రైతులంతా తప్పనిసరిగా పంట ఇన్సూరెన్స్ చేయించు కోవాలని ప్రతి ఎకరాకు రూ.70 చొప్పున ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. అదే విధంగా ఎరువులకు సంబంధించి రైతు సేవా కేంద్రాల్లోనూ పిఎసిఎస్ సొసైటీలను అందుబాటులో ఉంటాయన్నారు. తొలకరి పంటకు వాడవలసిన విత్తనాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్ నాయకులు పాలెం రైతులు, వ్యవసాయ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి - పిఠాపురం

బంగారు నగల చోరీకి పాల్పడిన వ్యక్తికి నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.విజయరామేశ్వరి బుధవారం తీర్పు ఇచ్చారు. పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో కనకదుర్గ అమ్మవారి గుడిలో గత సంవత్సరం నగల చోరీ ఘటనపై కేసు దర్యాప్తు చేపట్టారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నంకు చెందిన తబిరిశెట్టి శ్రీనును నిందితునిగా గుర్తించి అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో కోర్టు నాలుగేళ్ల జైలు శిక్ష విధించినట్టు తెలిపారు.

డ్రెయిన్‌లో పడి యువకుడు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రమాదవశాత్తూ టేకి డ్రెయిన్‌లో పడి ఒక యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కోలంకకు చెందిన దాకమూరి నాగరాజు (22) హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. ఇటీవల గ్రామంలో అమ్మవారి జాతరకు వచ్చాడు. సోమవారం రాత్రి కోలంక నుండి ద్రాక్షారామం వెళుతుండగా ఉప్పుమిల్లి శివారు వద్ద బైకు డ్రెన్‌లోకి జాపోవడంతో గల్లంతయ్యాడు. తాళ్లరేవులో బుధవారం నాగరాజు మృతదేహం లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగరాజుకి వివాహం కాలేదు తల్లిదండ్రులు ఉన్నారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్టు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

గుర్తుతెలియని వాహనం ఢీకొని చెప్పుల షాపు యజమాని మతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గూడపాటి నాగ సత్య చంద్రశేఖర్ (44) స్థానిక మెయిన్ రోడ్‌లో చెప్పులు షాపు నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ఇంటి నుండి బయటకు వచ్చిన చంద్రశేఖర్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య దివ్య, 12 ఏళ్ల కుమారుడ్ను, పదేళ్ల కుమార్తె ఉన్నారు. ఎస్ఐ ఎన్.రామలింగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాతఇంజరంలో కూలిన పెంకుటిల్లు

వర్షాలకు కూలిన పెంకుటిల్లు

ప్రజాశక్తి- ఐ.పోలవరం

పాతఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హైస్కూల్ సమీపంలో మంగళవారం రాత్రి వర్షాలకు కర్నెడి అబ్బులు పెంకుటిల్లు పై కప్పు కూలి ంది. ఈ ఘటనలోకుటుంబసభ్యులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇంటిలో ఉన్న సామగ్రి ధ్వం సమయ్యాయి. విషయం తెలుసుకొని బుధవారం స్థాని క మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ పేరాబత్తుల వెంకట రమణ, పంచాయతీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలి ంచారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందాల్సి న సాయం వచ్చే విధంగా కృషి చేస్తామ అన్నారు.

ముమ్మరంగా వరి నాట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వారం రోజులుగా కురుస్తున్న తొలకరి వర్షాలతో వరి నాట్లు ఊపందుకున్నాయి. రోజూ కురుస్తున్న వర్షాలకు రైతులు పంటదమ్ములను వేగవంతం చేశారు. తొలకరి పంటకు అధిక శాతం వరి నాట్లు సాంప్రదాయ పద్ధతులు వేయడం రైతులకు. ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం వెదజల్లే పద్ధతులను కూడా కొందరు పాటించడంతో సుమారు 20 శాతం వరిచేలు వెదజల్లుతున్నారు. మిగిలిన 80 శాతం సాంప్రదాయ కొట్టినట్లు వేస్తున్నారు. వరి నాట్లు వేసేందుకు పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున వలస కూలీలు ఆంధ్ర కోనసీమ, జిల్లాలకు చేరుకున్నారు. వీరి సహాయంతో వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జూలై నెలాఖరు వరి నాట్లు పూర్తవుతాయని వ్యవసాయ అధికారులు తెలియ జేస్తున్నారు. రామచంద్రపురం మండలంలో 17 వేల ఎకరాలను, కె.గంగవరం మండలంలో 15,560 ఎకరాలను రైతులు తొలకరి క సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు తెలియజేశారు.

ముంపులోనే పలు రోడ్లు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇటీవల కురిసిన వర్షాలకు నగర పంచాయతీ లోని పలు రోడ్లు ముంపు బారిన పడటంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఒకటో వార్డు రాజుపాలెం గ్రామంలో పలు రోడ్లు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముంపు భారిన పడ్డాయి. దీనితో రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో మురుగు నీరు పోయేందుకు సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకు సైతం రోడ్లు ముంపు బారిన పడుతున్నాయి. ఇప్పటికైన అధికారులు,ప్రజా ప్రతినిధులు మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తే శ్రేయస్కరమని పలువురు కోరుతున్నారు

పలువురికి నేత్ర వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఏలేశ్వరం

పేరవరం గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రాజమండ్రి బుద్ధుడు హాస్పిటల్ డాక్టర్ సజ్జా శ్వేత, సిబ్బంది 120 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వీరిలో 20 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి చైర్మన్ మైరాల నాగేశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ కర్రి బాబ్జి, బేరి అరవింద కుమార్, అవసరాల సూర్యప్రకాశరావు ఉన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- కార్మిక వర్గ సత్తా చాటుదాం
- జులై 9 సమ్మెను విజయవంతం చేద్దాం
- ఉద్యోగ, కార్మిక, రైతు,కౌలు రైతు,ప్రజా సంఘాల పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం

ఉద్యోగ, కార్మిక, రైతు,కౌలు రైతు,ప్రజా సంఘాల పిలుపు మేరకు జులై 9వ తేదీన సమ్మె విజయవంతం చేయాలని బుధవారం అమలాపురం ప్రెస్ క్లబ్ లో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కి గుడే దుర్గాప్రసాద్, కె.సత్తిరాజు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, ఎఐటియుసి జిల్లా సీనియర్ నాయకులు కె.సత్తిబాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వరావు, కౌలు రైతు జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు మోహనరావు, మిడ్ డే మీల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యవేణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుని విజయవంతం చేయాలని నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 10 గంటల పని విధానాన్ని, అధిక గంటల పని విధానాన్ని, రాత్రి సమయంలో మహిళల పని చేయు విధానాన్ని తీవ్రంగా సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ రంగంలో నూతన మార్కెట్ విధానాన్ని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని, రుణాల రద్దు చేయాలని, రైతులకు అన్ని విధాల సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్ కి కనీస వేతనాలు అమలు చేయాలని,వ్యవసాయ కూలీలు కూడా కార్మిక చట్టాలు వర్తింపజేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని 200 రోజులకు పెంచాలని రూ.800 కూలి ఇవ్వాలని రోజుకి డిమాండ్ చేశారు. పెంచిన రైల్ చార్జీలను తగ్గించాలని,చేతి వత్తుల అందర్నీ ఆదుకోవాలని, రుణాలు కల్పించాలని కోరారు. విద్యుత్ సంస్కరణ రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించకూడదని ప్రభుత్వంపై ధ్వజ మెత్తారు. కరెంటు చార్జీలు పెంపును తీవ్రంగా వ్యతిరేకించారు. తల్లికి వందనం అర్హులైన వారందరికీ ఇవ్వాలని మరోసారి సర్వే చేసి గుర్తించి అందరికీ అందించాలని కోరారు. కేంద్రంలో రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్లకు వ్యతిరేకంగా, బిజెపి దాని అనుబంధ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని, ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గం సత్తా చాటేందుకు జూలై 9 జరిగే సమ్మె ఒక మచ్చు తునకగా నిలబడాలని , తమ బలం చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్, త్రివేణి, పార్వతి, విజయలక్ష్మి, తాడి నరసింహమూర్తి , మిడ్ డే మిల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం

పథకాలపై ఇంటింటా ప్రచారం

రామచంద్రాపురంలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమలో బుధవారం కూటమి ప్రభుత్వ ఎంఎల్ఎలు పాల్గొన్నారు. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. **రామచంద్రపురం:** సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం మంత్రి సుభాష్ పట్టణంలోని 1,2,3 వార్డులో ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలనలో జరిగిన అభివద్ధి, సంక్షేమం ప్రజలకు ఆయన వివరించారు. అలాగే ప్రజాభిప్రాయాలు సేకరించి మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గరికపాటి సూర్యనారాయణ, నియోజకవర్గ, మండల కన్వీనర్లు, యూనిట్, బూత్ కన్వీనర్లు, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **అల్లవరం:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అల్లవరం మండలం, తాడికోన గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు చేయబోతున్న మంచిని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ వేగిరాజు వెంకటరాజు, అల్లవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పచ్చిమాల ఏడుకొండలు, తాడికొన టిడిపి గ్రామ కమిటి అధ్యక్షులు సుంకర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** కూటమి ప్రభుత్వం పై వైసిపి నాయకులు అసత్యాలను ప్రచారం చేసున్నారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండపేట పట్టణం 9వ వార్డులో బుధవారం ఎంఎల్ఎ వేగుళ్ల పర్యటించారు. ఇంటింటికి వెళ్లి పథకాలు అన్ని అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ తదితరులు, పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండపేట వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి అప్పన్నబాబు ఆధ్వర్యంలో 11వ వార్డులో పర్యటించారు. **ఆత్రేయపురం:** వాడపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రారంభించారు. ముందుగా ఆయన వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి వివరించారు. కార్యక్రమంలో ఆకుల రామకష్ణ,కరుటూరి నరసింహారావు, కుశంపూడి రామకష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎన్. కొత్తపల్లిలో ఎంఎల్ఎ ఆనందరావు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ,గ్రామ కమిటీ అధ్యక్షులు లంకే శ్రీనివాస్,టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడు, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** అనాతవరం గ్రామంలో "సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమాన్ని ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ మిమ్మితి చిరంజీవి మరియు నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు, చిక్కాల అంజి బాబు, దంగేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు **అంబాజీపేట:** సిఎంచంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం పురోభివృద్ధి దిశగా పయనిస్తుందని జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం అన్నారు. పసుపల్లిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గూడాల ఫణి ఆద్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు పరచిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. నియోజకవర్గ కో న్వినర్ డివివి.సత్య నారాయణ, మండల శాఖ అధ్యక్షులు ఫణి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర, నియోజకవర్గ,మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. .

అనాతవరంలో పాల్గొన్న ముమ్మిడివరం ఎంఎల్ఎ సుబ్బరాజు

కార్యక్రమంలో పాల్గొన్న మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల

పసుపల్లిలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షురాలు, పార్టీ శ్రేణులు

క్షయపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కందులపాలెం గ్రామంలో టిబి ముక్త భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి లక్షణములతో బాధపడే వారిని గుర్తించి 23 మందికి వైద్య పరీక్షల నిర్వహించారు. అనంతరం వారందరికీ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ క్షయ వ్యాధి రహిత భారతదేశం కోసం మనమందరం కషి చేయాలన్నారు. మందుల ద్వారా వ్యాధిని తగ్గించవచ్చునని వివరించారు. క్షయ వ్యాధిని నిర్మూలించుటలో ప్రభుత్వ సంస్థలు, ఎన్‌జిఒ సంస్థలు ప్రజలందరితో కలిసి పనిచేయాలన్నారు. అనంతరం టిబి ఫ్రీ ఇండియా పై ప్రతిజ్ఞ చేశారు. రామచంద్రపురం టియు పరిధిలో జూన్ నెలలో ఐదు కొత్తకేసులకు చికిత్స మొదలు పెట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టిఎల్ఎస్ భాను బేగం, టిబి హెచ్‌వి పావని, సూపర్‌వైజర్లు జి.రత్నం, డి.రాజేశ్వరి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

విద్యుత్ వైర్లు పడిన ఘటనా స్థలం

విద్యుత్ తీగలపై పడిన కొబ్బరిచెట్టు

- విరిగిన విద్యుత్ స్తంభం,
- ప్రమాదం తప్పించుకున్న ఇద్దరు యువకులు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి గ్రామంలో 11 కెవి విద్యుత్ వైర్లపై కొబ్బరి చెట్టు పడింది. దీంతో విద్యుత్ స్తంభం విరిగింది. ఈ ఘటన మడికి 216వ నెంబర్ జాతీయ రహదారి నుంచి దుళ్ళ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఘటన ఓ ఇంటి వద్ద నిలుచున్న ఇద్దరు యువకులపై వైర్లు పడుతున్న విషయాన్ని గమనించిన వారు తృటిలో తప్పించుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం మడికి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పని నిమిత్తం ఓ ఇంటి వద్ద నిలుచుని ఓ గృహిణి వద్ద నుంచి వివరాలు అడుగుతున్నారు. ఇంతలో పెద్ద శబ్దంతో కొబ్బరి చెట్టు వైర్ల పై పడటంతో కింద నిలుచున్న యువకుడు ద్విచక్ర వాహనంపై ఉన్న మరో యువకుడిని అప్రమత్తం చేయడంతో ఇద్దరు యువకులు ప్రాణపాయ స్థితి నుండి తప్పించుకున్నారు. అదే సమయంలో గహిణి చిన్నారితో నిల్చుని ఉందని వారు కూడా అప్రమత్తమై తప్పించుకున్నారని తెలిపారు. కొబ్బరి చెట్టు వైర్లపై పడిన వెంటనే చొప్పెల్ల విద్యుత్ సబ్ స్టేషన్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, విద్యుత్ సరఫరా ఆగకపోతే భారీ ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. కాగా స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది హాజరై ప్రమాద సమాచారం ఇవ్వడంతో ఎఇ డి.ఎం.ఠ.దుర్గాప్రసాద్, ఎల్ఐ సుబ్రహ్మణ్యంతో ఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికపై స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ ను పునరుద్దించారు. కాలువ గట్టుపై ఒకవైపుకు ఒరిగి ఉన్న భారీగా పెరిగిన కొబ్బరి చెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


దాతలకు విఘ్నేశ్వరుని చిత్రపటం అందిస్తున్న ఆలయ అర్చకులు

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన అయినవిల్లిలోని విఘ్నేశ్వర స్వామి వారిని బుధవారం కైకలూరు మండలం అరుతేగలపాడు గ్రామానికి చెందిన చిలుకూరి కిషోర్‌బాబు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారి నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహుకరించారు.

8న ఉపాధి భవన్‌లో జాబ్‌మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఉపాధి భవన్లో 8న ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తారని రాష్ట్ర మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాకుఎల్, టి కన్‌స్ట్రక్షన్స్, కోబెల్క కన్‌స్ట్రక్షన్స్, హంటర్ డౌగ్లస్, విటల్ పేపర్ ప్రొడక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు హాజరుకానున్నారు. రామచంద్రపురం కెవిఆర్.ఆసుపత్రి వెనుక గల ఉపాధి భవన్ నందు ఈ ఇంటర్వ్యూలు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాకు మరిన్ని వివరాలు కోసం 9515481671 నెంబర్‌ను సంప్రదించవచ్చున్నారు.

పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

ప్రజాశక్తి - అమలాపురం

సంక్షేమ వసతి గృహాల్లో డొక్కా సీతమ్మ మధ్యా హ్నబడి పథకంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సంపూర్ణంగా అందించాలని ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మీరెడ్డి, మరొక సభ్యులు జక్కం పూడి కృష్ణ కిరణ్, జిల్లా సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు తూనికలు కొలతలు ఫుడ్ సెక్యూరిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో, జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్, సాంఘిక సంక్షేమ బిసి సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు, ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, సిడిపిఒలు, బిసి వెల్ఫేర్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద ఇంటింటా తడి, పొడి చెత్త వేరు వేరు సేకరణపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం స్వచ్ఛ రావులపాలెం పేరుతో గ్రామస్థులలో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఇంటింటా వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త గురించి వివరించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో డిఎల్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గంపేట

కాండ్రేగుల, రామవరం గ్రామాలలో డిఎల్‌డిఒ బాలమణి బుధవారం పరిశీలించారు. కాండ్రేగుల గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. చెత్తను రోడ్డు మీద వేయకూడదని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణపై శ్రద్ధ వహించాలని పంచాయితీ కార్యదర్శి పి.నూకరాజు ను ఆదేశించారు.

CHANGE OF NAME

My previous Name is PUVVADA KESAVA SATEESH, S/o. PUVVADA VEERABHADRA RAO, Peda Bhimpalli, Devipatnam Mandal, E.G.Dist.,
My Changed Name is **MUHAMMAD ABDUS SAMI,** S/o. PUVVADA VEERABHADRA RAO, Peda Bhimpalli, E.G.Dist., since today onwards. Iam being called as **"MUHAMMAD ABDUS SAMI".**

MUHAMMAD ABDUS SAMI
Cell: 94941 55313

పుట్టిన తేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను **కంతమని శేషారత్నం,** తండ్రి: రామారావు (లేట్). తల్లి: అప్పాయమ్మ (లేట్), ఇంటి నెంబరు. 2-456. తూర్పు చోడవరం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దంపతులకు. 18-06-1966వ సంవత్సరంలో నాల్గవ సంతానముగా జన్మించి ఉన్నాను. ఈ తేదీ నా యొక్క స్కూలు స్టడీ సర్టిఫికెట్ అనుసరించి ధ్రువీకరించబడినది. ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి ఏడు రోజుల లోపుగా కొవ్వూరు ఆర్డీవో, నల్లజర్ల తాసిల్దార్, తూర్పు చోడవరం గ్రామపంచాయతీకి గాని తెలియజేయగలరు.

కంతమణి వెంకటరత్నం చౌదరి
తండ్రి: కంటమణి రామారావు (లేట్)
డోర్ నెంబర్: 2- 456, తూర్పు చోడవరం.
నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్, పిన్ కోడ్: 534111.
ఫోన్ నెంబర్: 94410 35405

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
D.O.P. No. 77/2024

Between:
మేడా వెంకటేష్ -పిటీషనర్
మరియు
శ్రీమతి మేడా భూలక్ష్మి -రెస్పాండెంటు

To:
శ్రీమతి మేడా భూలక్ష్మి, భర్త: వెంకటేష్, తండ్రి: లేటు మానపాటి అన్నపూర్ణయ్య, నివాసం: బిసి కాలనీ, శ్రీకృష్ణపట్నం గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు విడాకులు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించు చున్నారు. కావున, మీరు **ది. 02-09-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దొండపాటి రంగారావు
స్థలం: కొవ్వూరు **డి.డి.వి.కృష్ణారావు**
తేది: 02-07-2025 అడ్వకేట్స్, కొవ్వూరు

In the Court of the Hon'ble IVth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 313/2025

Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Represented by its Manager ***...Plaintiff***
AND
Mohan Kumar Guthula ***...Defendant***

Defendant:
Mohan Kumar Guthula, S/o. Nageswara Rao, Business, D.No. 7-195, Turangi, Kakinada Rural Mandal, Kakinada, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టర్ పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S. 121/2017

Between :
Smt. Dhanekula Sailaja, W/o. Nagendra Babu, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District. ...Plaintiff
and
1) Satyadevara Basavayya, S/o. (Late) Sathiyya and 8 Others.
7) Sigatapu Varalakshmi, W/o. (Late) Lovaraju, D.No.2-246, Simhadri Nagar, Near Kakinada Public School, Valasapakala, Kakinada.
...7th Defendant

పై నెంబరు సూట్‌లో (లేటు) సిగటాపు లోవరాజు గారి భార్య అయిన మిమ్ములను వారసులుగ 7వ ప్రతివాదిగా చేర్చియున్నారు. మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 18-07-2025వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. సదరు దినమున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.30-06-2025 సెల్: 9849170270

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
E.P. 36/2024 in O.S. 130/2012

Between :
Guthula Johnson, S/o. Veeraju, D.No.69-3-30, Kakinada.
...Decree Holder
and
Aripirala Venkata Ramana Sai Prasad & 4 Others
...Judgement Debtors

To,
JDr - 1 : Aripirala Venkata Ramana Sai Prasad, S/o. Subrahmanyam, D.No. 2-394, Bank Colony, Madhavapatnam Village, Kakinada Rural.

పై నెంబరు ఇపిలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 22-07-2025వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. సదరు దినమున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ ప్లీడరు గారి ద్వారా కాని హాజరయ్యి ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల ఏమీ లేవని భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.30-06-2025 సెల్: 9849170270

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.6/2021 in O.S.No.191/2018

Between:
Kale Satya Veera Varalakshmi ...DHr/Plaintiff
and
Bolisetti Veera Venkata Narasimha Rao (died) and others ...JDrs/Defendants

To:
JDr2: Bolisetti Arunadevi, W/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada
JDr3: Bolisetti Nagarjuna, S/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada
JDr4: Bolisetti Sai Venkat, S/o. Late Veera Venkata Narasimha Rao, Hindu, Business, D.No.5-7-10, Near II Town Police Station, 2nd Road, Near Sky Furniture Shop, Suryaraopet, Nookalamma Temple Street, Kakinada

పై నెంబరు అమలు గ్రంథములో సదరు 2 to 4 JDrs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**14-07-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 168/2024 in O.S. No. 112/2018

Between:
The Divisional Manager, Divisional Office, LIC of India, Morampudi Junction, Rajamahendravaram ***...Petitinoer***
AND
Gundu Suryaratnam and Others ***...Respondnets***

R-7: Pabolu Nookaraju Satyanarayana Murthy, S/o. PUnnayya, Hindu, aged 70 years, D.No. 12-2-38, G-2, NVR Colony, Golden Apartments, Danthuvari Street, Kakinada.
...7th Respondent

పై నెంబరు పిటిషన్‌లో 7వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **డి.వి.కృష్ణారావు**
02-7-2025 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 142/2024

Between:
M/s. Shriram Finance Limited, (Foremerly known as Shriram City Union Finance Limited), Rajahmundry01 Branch, rep. by its authorized Signatory and a special power of attorney holder Asst. General Manager, D.Rammohan ***...Plaintiff***
AND
Mamidi Vijay Kumar and Others ***...Defendants***

D-1: Mamidi Vijay Kumar, S/o. Satyanarayana, Hindu, aged 48 years, Business, residing at Door No. 30-12-6/4, Besta Veedhi, Golla Maridamma Gudi, Rajahmundry.
D-2: Mamidi Naga Durga Padmaja, W/o. Vijay Kumar, House wife, Hindu, residing at Door No. 30-12-6/4, Besta Veedhi, Golla Maridamma Gudi, Rajahmundry.
...1, 2 Defendants

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.ఎస్.లక్ష్మినారాయణ
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
02-7-2025 సెల్:9848033710

వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 63/2024
O.S. No. 488/2015

Between:
నక్కా వెంకటేశ్వర్లు **-డిక్రీ హోల్డరు**
మరియు
మెతుషల సోలమన్‌జయరాజు, S/o. జ్యోతి రాజు, R/o. Nearest D.No. 29-28-07, కర్రా విజయలక్ష్మి బిల్డింగు, గ్రౌండు ఫ్లోరు, యరకల వీధి, లక్ష్మివారపుపేట, రాజమహేంద్రవరం **-జడ్జిమెంటు డెటారు**

పై నెంబరు Execution గ్రంథములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెటారు తాలూకు ఈక్రింది ఉదహరించిన E.P. షెడ్యూలు దాఖలాస్తి శ్రీ కోర్టు వారు **దివి. 11-08-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥ల** నుండి ఇస్తిహారు షరతులకు లోబడి వేలం వేయబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు సదరు కోర్టుకు హాజరు అయి పాటలో పాడుకోవలసినదిగా తెలియపర్చడమైనది. పాటలో పాల్గొనుటకు వివరములు DHr అడ్వకేటు గార్ని కలిసి తెలుసుకోవలెను.

<u>షెడ్యూలు ఆస్తి వివరములు</u>

తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబు రిజిస్ట్రారు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషను ఏరియా, రాజమహేంద్రవరం 14వ వార్డు, బెస్తా వీధి, బుడంపర్తి వారి సందు, టి.ఎస్. నెం. 1720, డో.నెం. 30-13-10, ఇప్పటి డో.నెం. 30-13-10/ఎ, టైల్డు హౌస్, స్థలం డాక్యుమెంటు నందు 2వ అయిటము దక్షిణం వైపు ఖాళీ ఇంటి స్థలం 40.08 చ॥గ॥ స్థలమునకు హద్దులు, కొలతలు.

తూర్పు: వీధి - 13'-0", **దక్షిణం:** టేకి మంగరాజు గారి ఆస్తి - 30', **పడమర:** దంగేటి బ్రాహ్మడు మరియు ఇతరుల ఆస్తి - 13', **ఉత్తరం:** బి.వి.నాగుకుమార్ గారి ఆస్తి - 25'-6".

ఈ హద్దుల మధ్యస్తమైన చ॥గ॥ 40-08 లు స్థలం, యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

<u>డిక్రీ హోల్డరు విలువ: రూ. 4,80,960=00</u>
<u>అమీనా విలువ: రూ. 10,00,000=00</u>
<u>మార్కెట్ విలువ: రూ. 13,22,640=00</u>
<u>JDr విలువ: ఇవ్వలేదు</u>

దుండి ప్రభాకరరావు
DHr తరపు అడ్వకేటు
డో.నెం.2-278, Upstair
Near Panchayat Office
రాజమండ్రి Bommuru
ది.02-07-2025 Rajahmundry
Cell: 9014751151